



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం 14 జూలై 2025 4 పేజీలు

### ఎల్లారెడ్డి నియోజకవర్గంలో

## విద్యాభివృద్ధికి ప్రాధాన్యత

### - కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మదన్ మోహన్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని విద్యలో అభివృద్ధి చెందిన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ తెలిపారు. విద్యను సమాజ అభివృద్ధికి మూలస్తంభంగా భావిస్తూ, నియోజకవర్గవ్యాప్తంగా పలు కీలక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తాజాగా ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో రూ. 3.5 కోట్ల నిధులతో నిర్మిస్తున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ (కేజీబీవీ) నిర్మాణ పనులను ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదివారం స్వయంగా సందర్శించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లతో అధికారులతో



నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ నాణ్యతపై రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అదేవిధంగా, రూ. 70 కోట్ల నిధులతో నిర్మిస్తున్న అడ్వాన్స్డ్ ఇన్ఫర్మేషన్ అండ్ ట్రైనింగ్ సెంటర్ ( ఏ ఐ టీ సి) పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురాబోతున్నామని తెలిపారు. ఇది విద్యార్థులు, యువతకు నూతన అవకాశాల ద్వారాన్ని తెరచుతుందన్నారు రూ. 200 కోట్లతో "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్" ఏర్పాటుకు సంబంధించిన పనులు త్వరలో ప్రారంభమవుతాయని వెల్లడించారు. ఇది విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధికి, సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహద (మిగతా 2లో)



## ఘనంగా బోనాలు పండుగ

### - చాముండేశ్వరి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి నియోజకవర్గం దోమకొండ మండల కేంద్రంలోనీ చాముండేశ్వరి దేవి స్వామి ఆలయ బోనాల మహోత్సవం బీక్కునూరు మండలం భాగీరథపల్లి గ్రామంలో ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగలో ముఖ్యఅతిథిగా పాలొన్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ దోమకొండ మండల కేంద్రంలో (మిగతా 2లో)





## ఇందూర్ లో ఘనంగా ఊర పండుగ

### - గ్రామదేవతల ఊరేగింపు

**సూర్య - మోపాల్**

ఇందూర్ నగరంలో ఊర పండుగ ఘనంగా ప్రారంభమైంది. పోతురాజుల విన్యాసం ఆకట్టుకుంది. పాడి పంటలు, పిల్లా జెల్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఇందూర్ ప్రజలు ప్రతి ఏటా ఊర పండుగను ఘనంగా నిర్వహిస్తారు. నగరంలోని ఖిల్లా "శారదాంబ గద్దె" నుంచి దేవతల ఊరేగింపు ప్రారంభించారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తాతో పాటు సర్వ సమాజ్ కమిటీ కన్వీనర్ ఎండల లక్ష్మి నారాయణ, కో కన్వీనర్ ప్రవీణ్, ఏసీపీ రాజా వెంకట రెడ్డి, తదితరులు హాజరయ్యారు. గాజుల్ పేట్ వద్ద "సరి"ని వేసి భక్తులకు అందజేస్తున్నారు. పెద్ద బజారు నుంచి వినాయకనగర్, (మిగతా 2లో)







## సతీ సమేతంగా బోనమెత్తిన పోచారం

**సూర్య- బాన్సువాడ రూరల్**

2లో



### అమ్మవారి దీవెనలతో వర్షాలు సమృద్ధిగా కురవాలి,

## పాడి పంటలు సమృద్ధిగా పండాలి

### - బోనాల వేడుకల్లో ఎమ్మెల్యే మదన్మోహన్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం లోని, 6వ వార్డు,ఇందిరానగర్ కాలనీలో ఘనంగా నిర్వహించబడిన శ్రీ రేణుక ఎల్లమ్మ 18వ వార్షికోత్సవ బోనాల వేడుకల్లో స్థానిక (మిగతా 2లో)





## సతీ సమేతంగా బోనమెత్తిన పోచారం

**సూర్య- బాన్సువాడ రూరల్**

ఆషాడ మాసం బోనాల పండుగ సంబరాలలో రాష్ట్ర వ్యవసాయ సలహా దారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం(శ్రీనివాసరెడ్డి సతీ సమేతంగా పాల్గొన్నారు. బోనం ఎత్తుకొని ఊరేగింపులో పాల్గొన్నారు. ఆదివారం బాన్సువాడ పట్టణ కేంద్రంలోని సంగమేశ్వర కాలనీలో బోనాల పండుగ లో పోచారం శ్రీనివాస్ రెడ్డి సతీమణి పుష్ప తో కలిసి పండగ సంబరాల్లో పాలుపంచుకున్నారు. ఆలయంలో పోచారం దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుద్రూర్ మండల కేంద్రంలో నిర్వహించిన బోనాల సంబరాల్లో పోచారం శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఆయన తనయుడు పోచారం భాస్కర్ రెడ్డి కూడా పాల్గొని బోనమెత్తారు. బోనాల పండుగను ప్రజలు అత్యంత ఉత్సాహంతో,భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆయన సోదరుడ శంభు రెడ్డి, ప్రేమల, పోచారం సురేందర్ రెడ్డి, బాన్సువాడ పట్టణ నాయకులు ప్రజా ప్రతినిదులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా గ్రామ దేవతల ఊరు పోచమ్మ పండుగ ఉత్సవాలు

**సూర్య కమ్మర్ పల్లి**

కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని హాసాకొత్తూర్ గ్రామంలో గ్రామ దేవతల ఉత్సవాల పండుగ సందర్బంగా ఆదివారం రోజున వనభోజనల పండుగ అంటే అడవిలో భోజనం అని అర్థం.ఈ పండుగ స్నేహితులు మరియు బంధువులతో అందరితో కలిసి చెట్ల కింద తోటలో చేసే సాంప్రదాయ పండుగ కార్యక్రమం.అందులో భాగంగా ఆదివారం గ్రామంలోని గ్రామ దేవత అయినా ఊరు పోచమ్మ దేవాలయం వద్దకు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గంగపుత్రుల సంఘ సభ్యుల వల గొడుగుతో, గ్రామ పోతురాజుల నృత్యాలతో,డప్పుల సోంపులతో గ్రామంలో ఊరేగింపు చేస్తూ ఊరు పోచమ్మ వద్దకు చేరుకొని అక్కడ ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి,వాన దేవతను వర్షలు బాగా పడాలని స్మరించుకుంటూ గ్రామంలోని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని,పాడిపంటలు బాగా పండాలని,గ్రామ దేవత అయినా ఊరు పోచమ్మను ప్రతి ఒక్కరు వేడుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు ధర్పల్లి సతీష్,సెక్రెటరీ గడ్డం వినోద్, మేకల క్రాంతి, పృథ్వీరాజ్,పశుల మనోజ్,శ్రీను, కిషన్ గౌడ్,లక్ష్మీనారాయణ,మహిపాల్,దేవేందర్ కమిటీ సభ్యులు గ్రామ సీనియర్ నాయకులు, మరియు గంగ పుత్రుల సంఘం అధ్యక్షుడు శంకర్, గంగసాగర్,నారాయణ,అశోక్,రణదీర్,గ్రామ పెద్దలు,చిన్నలు, వృద్ధులు ప్రజలు చాలా సంతోషంగా పాల్గొన్నారు..

## వైభవంగా ఎల్లమ్మ బోనాలు

**సూర్య- నవీపేట్**

మండల కేంద్రంలో గల కౌండిన్య గౌడ కుల సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ బోనాలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో ఇంటికో బోనాన్ని నెత్తిన ఎత్తుకొని ఊరేగింపుగా రేణుక ఎల్లమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు పిల్లాపాపలు, పాడిపంటలను చల్లగా చూడాలని, వర్షాలు బాగా కురవాలని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి గంగాధర్ గౌడ్, జగదీశ్వర్ గౌడ్, సంతోష్ గౌడ్, రాజేందర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, శేఖర్ గౌడ్, మోహన్ గౌడ్, దేవా గౌడ్ తోపాటు గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.





## మాలల ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చేయండి.

**సూర్య- బాన్సువాడ రూరల్.**

మాలల ఆత్మీయ సమ్మేళనం ఈనెల 27న బాన్సువాడ లో నిర్వహిస్తునా ్నమని, విజయవంతం చేయాలని మాల సంఘం తెలంగాణ వ్యవస్థాపకులు అయ్యల సంతోష్ పిలుపునిచ్చారు. ఆదివారం బాన్సువాడ ఆర్ అండ్ బి అతిథిగృహంలోమాల సంఘం నాయకులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా అయ్యాల సంతోష్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో తొలిసారిగా బాన్స్వాడ పట్టణంలో మాలల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంకు ముఖ్య అతిధిగా కార్మిక, ఉపాధి, మైనింగ్ శాఖ మంత్రివర్యులు శ్రీ వివేక్ వెంకట స్వామి విచ్చేస్తున్నారన్నారు. కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలోనీ మాల కులస్తులుఅధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు.మాలల ఐక్యతను చాటి, కార్యక్రమంను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మాల సంఘం బాన్స్వాడ డివిజన్ అధ్యక్షులు మిర్జాపూర్ సాయన్న, మాల సంఘం సీనియర్ నాయకులు మల్లూరు సాయిలు,రాష్ట్ర కార్యదర్శి గౌడి నర్సింలు,కోటగిరి మాల సంఘం అధ్యక్షులు దండు భూమేష్,నశ్రుల్లబాద్ మండల అధ్యక్షులు బాల సాయిలు, జుక్కల్ ఇంచార్జ్ మరియు జాతీయ మాలల ఐక్య వేదిక అధ్యక్షులు గైని ప్రవీణ్ కుమార్,పుప్పాల సైదయ్య, పాల గంగారాం,భైరపూర్ బేగరి గంగారాం, గున్న సాయిలు, బేగరి రాములు తదితరులు పాల్గొన్నారు.



## న్యూ బీసీ కాలనీలో మైసమ్మ ఉత్సవాలు

**సూర్య రాజంపేట**

రాజంపేట మండలంలోని న్యూ బీసీ కాలనీలో ఆదివారం మైసమ్మకు ఎల్లమ్మకు బోనాల ఉత్సవాలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో నిర్వహించే ఉత్సవ కార్యక్రమాలలో భాగంగా ఈ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. కాలనీలోని ప్రతి ఇంటి నుంచి అమ్మవార్లకు బోనాలు సమర్పించి నైవేద్యాన్ని సమర్పించారు. చిన్న పెద్ద తేడా లేకుండా ఉత్సవాలను పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు అంబరాన్ని అంటే విధంగా జరిపారు. ఈ సంవత్సరం పిల్ల పాపలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అలాగే పాడి పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కార్యదర్శి కుంటోళ్ళ యాదయ్య, సుతారి లక్ష్మి, బెస్త రాజనరసింహులు, గుర్రాల నారాయణ, బండారి సాయిలు, జలగడుగుల నర్సింలు, సాగర్, తోడంగల కృష్ణ, తో పాటు కాలనీ పెద్దలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే..

**సూర్య- బాన్సువాడ రూరల్.**



బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర్ కాలనీలో దుర్గామాత ఆలయం వద్ద ఆదివారం జరిగిన బోనాల ఉత్సవాల్లో బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి పాలుపంచుకున్నారు. దుర్గామాతను దర్శించుకునీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మాసానిశేఖర్ రెడ్డి, నాయకులు మంత్రి గణేష్, ప్రతాప్ సింగ్ రాథోడ్ ,మాజీ జెడ్పిటిసి కొత్తకొండ భాస్కర్, మాసాని శ్రీనివాస్ రెడ్డి, పట్లోళ్ల దేవేందర్ రెడ్డి, మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భాను గౌడ్ ,నందు పటేల్ ,పఠాన్ అంజాద్ ఖాన్ , బాడీ శ్రీనివాస్ వెంకట్ రెడ్డి, ఎస్టిసెల్ మండల అధ్యక్షుడు అంబర్ సింగ్ ,తారు నాయక్ , యూనిస్ ఖాన్, మాజీ సదర్స్ దడిగే హైమద్ ,సదర్ మహబూబ్ ,బండి సాయిలు రఫిక్ , తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి ప్రాధాన్యత

(మొదటి పేజి తరువాయి)

పడుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని అనేక ప్రభుత్వ పాఠశాలలకు మరమ్మతులు, వసతుల కల్పన కోసం నిధులు విడుదల చేసినట్లు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెరుగుతున్నదని, చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పిస్తున్నారని పేర్కొన్నారు. విద్యలో సమానత్వాన్ని సాధించేందుకు, ఆధునిక సదుపాయాలతో ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరచడం మా ప్రధాన లక్ష్యం. అని అన్నారు ప్రతి విద్యార్థి, ప్రతి కుటుంబం నాణ్యమైన విద్య పొందాలి అనే సంకల్పంతో ముందుకు సాగుతున్నాం, అని ఎమ్మెల్యే మదన్ మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ వీణ బాయి, తోపాటు ఉపాధ్యాయినీలు, కస్తూర్బా సిబ్బంది ,, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు, కురుమ సాయిబాబా, పాఠకుల వినోద్ గౌడ్ తాజా మాజీ మున్సిపల్ ఛైర్ మెన్ పద్మ శ్రీకాంత్, మార్కెట్ కమిటీ చైర్మ పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ మత్త మాల ప్రశాంత్ గౌడ్, సొసైటీ డైరెక్టర్ నాగం గోపికృష్ణ, కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాలు పండుగ

(మొదటి పేజి తరువాయి)

చాముండేశ్వరి దేవి స్వామి దేవాలయ బోనాల ఊరేగింపులో పాల్గొని అనంతరం భగీరథపల్లి ముత్యాలమ్మ తల్లి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాలు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు మాట్లాడుతూ చాముండేశ్వరి దేవి స్వామి ఆలయం ముత్యాలమ్మ తల్లి అమ్మవార్లు చాలా మహిమలు గల వారిని అన్నారు. నాకు ఆలయ అభివృద్ధి చేసే అవకాశం కల్పించిన అమ్మవారు కోరికలు కోరుకున్న వారికి కొంగు బంగారం అవుతుంది. ఆలయ అభివృద్ధికి నా వంతు శాయశక్తుల కృషి చేస్తాను అన్నారు.




## అమ్మవారి దీవెనలతో వర్షాలు సమృద్ధిగా కురవాలి, పాడి పంటలు సమృద్ధిగా పండాలి.

(మొదటి పేజి తరువాయి)

ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, భక్తులు, భజన బృందాలు, డీజే బృందాలతో ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. అనంతరం భక్తులతో కలిసి బోనం ఎత్తి, అమ్మవారికి సమర్పిం చారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిదేవి కృప వర్షాలు సమృద్ధిగా కురవాలనీ, రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లారెడ్డి ప్రజలందరిపైనా ఉండాలి. ప్రతి ఇంట్లో ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం తో ప్రజలు నిలకడగా జీవించాలని ఆయన కోరుకున్నారు, రైతులకు మంచి పంటలు పండాలి,అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్స్, సత్యనారాయణ, పద్మ శ్రీకాంత్, నీలకంఠం, బాలమణిపోచయ్య, నునుగొండ శ్రీనివాస్, కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు, కురుమ సాయిబాబా, పాఠకుల వినోద్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్రామిరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ మత్త మాల ప్రశాంత్ గౌడ్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్, పప్పు వెంకటేశం, నాయకులు,, కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యాసాగర్, వందలాది మంది కాలనీ వాసులు, మహిళలు, యువత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇందూర్ లో ఘనంగా ఊర పండుగ

(మొదటి పేజి తరువాయి)

మహాలక్ష్మి నగర్, వరకు ఒక ఊరేగింపు, నెహ్రూ పార్క్ మీదుగా దుబ్బ వరకు మరో ఊరేగింపు కొనసాగుతుంది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. పోలీసులు భారీగా బందోబస్త్ నిర్వహిస్తున్నారు.కాంగ్రెస్ నాయకుడు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హాజరై ప్రత్యేక పూజలు చేసారు.

# బోనాలతో హోరెత్తిన బోనాల పండుగ

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆషాడం ఆదివారం కావడంతో గల్లి గల్లి లో బోనాల పండుగ ఘనం గా తీయడం జరిగింది. ప్రతిసారి లాగా కాకుం డా ఈసారి ఒకేరోజు కామారెడ్డి మొత్తం బోనాల తీయడం విశేషం. ఆషాడ మాసానికి ఆది దేవత చండీమాత కాబట్టి దీన్ని చండీమా సంగా పిలుస్తారు. ప్రకృతిని ప్రత్యక్ష దైవ స్వరూపంగా ఆరాధించడం మన సంప్రదాయం. ఆదిశక్తి వైభవ విలాసానికి ఆషాడ మాసం సంకేతం అని దేహి మహా తంత్రం పేర్కొంది.



ఆదిశక్తి నుంచి విస్తరించిన రూపాలే గ్రామదేవ తలని. ఆషాడంలో బోనాలు తీస్తారు 1864 లో ప్రారంభమైన ఈ బోనాల పండుగ రాష్ట్రమంతట జరుగుతుంది. గోల్కొండ జగదాంబ ఆలయంలో మొదలై బల్కంపేట ఎల్లమ్మ లాల్ దర్వాజా సికింద్రాబాద్ ఉజ్జయిని బోనాల పండుగతో ముగుస్తుంది. ఇట్టి ఆషాడ మాసంలో కామారెడ్డి జిల్లాలో కొత్త బస్టాండ్ మైసమ్మ ఆలయ వీక్లీ మార్కెట్ మరియు చాలా కాలనీలలో మైసమ్మ పోచమ్మ ఎల్లమ్మ దేవతలకు బోనాల పండుగలో మహిళలు బోనం ఎత్తుకొని సాంప్రదాయ, వస్త్రాధారణ తో పిల్లలు పెద్దలు కలిసి అమ్మవా రికి సమర్పించి అందరూ బాగుండాలని అమ్మవారిని వేడుకుంటారు.

## న్యూ బీసీ కాలనీలో మైసమ్మ ఉత్సవాలు

సూర్యరాజంపేట



రాజంపేట మండలం లోని న్యూ బీసీ కాలనీలో ఆదివారం మైసమ్మకు ఎల్లమ్మకు బోనాల ఉత్సవాలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో నిర్వహించే ఉత్సవ కార్యక్రమాలలో భాగంగా ఈ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. కాలనీలోని ప్రతి ఇంటి నుంచి అమ్మవార్లకు బోనాలు సమర్పించి నైవేద్యాన్ని సమర్పించారు. చిన్న పెద్ద తేడా లేకుండా ఉత్సవాలను పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు అంబరాన్ని అంటే విధంగా జరిపారు. ఈ సంవత్సరం పిల్ల పాపలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అలాగే పాడి పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కార్యదర్శి కుంటోళ్ళ యాదయ్య, సుతారి లక్ష్మి, బెస్త రాజనరసింహులు, గుర్రాల నారాయణ, బండారి సాయిలు, జలగడుగుల నర్సింలు, సాగర్, తోడంగల కృష్ణ, తో పాటు కాలనీ పెద్దలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన పోచారం

సూర్య - బాన్సువాడ రూరల్



బాన్సువాడ పట్టణ కేంద్రంలోని ప్రభు త్వ వెనుకబ డిన తరగతుల బాలిక ల వసతి గృహాన్ని ఆదివారం రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ వసతులు, భోజనం రుచిగా శుభ్రంగా అందిస్తున్నారని, విద్యార్థిను లను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో ఏమైనా సమస్యలుంటే నేరుగా తన దృష్టికి అధికారులు దృష్టికి తీసుకురావాలన్నారు. బాలికలు బాగా చదువుకొని వసతి గృహానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురా వాలని సూచించారు.కార్యక్రమంలోనో నార్ల రవీందర్, ఎజాజ్, పిట్ల శ్రీధర్, మోహన్ నాయక్, కాసుల రోహిత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అంబర్ సింగ్ ను సత్కరించిన మాజీ ఎమ్మెల్యే

సూర్య- బాన్సువాడ రూరల్.



బంజారా సేవా సంఘం బాన్సువా డ పట్టణ అధ్యక్షు నిగా ఎన్నికైన జరుపులఅంబర్ సింగ్ ను మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి ఘనంగా సత్కరించారు. ఆదివారం బాన్సువాడలో అంబర్ సింగ్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. బంజారాల అభివృద్ధికి కృషి చేయడమేకాకుండా,వారిఉన్నతికి తోడ్పడాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు ప్రతాప్ సింగ్ రాథోడ్, కొత్తకొండ భాస్కర్, మంత్రి గణేష్, తదితరులుపాల్గొన్నారు.

## అటవీశాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవం

సూర్య- బిక్కనూర్



వృక్ష సంపదను పెంచడమే లక్ష్యంగా అటవీ శాఖ పనిచే స్తుందని ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ రామకృష్ణ చెప్పారు. ఆదివారం మండలంలోని భాగిర్తిపల్లిలో వన మహో త్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది పెద్ద ఎత్తున మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు, వర్షాలు సమృద్ధిగా కురవాలంటే అటవీ సంపదను పెంపొందించాలని, ఇందులో భాగంగా ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున మొక్కలను నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి రమేష్, మండల అటవీశాఖ అధికారిని ప్రమీల, అటవి శాఖ బీట్ అధికారులు సురేష్, మహేష్, బాలరాజు అటవీశాఖ సిబ్బంది ఉన్నారు

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

### - ప్రభుత్వ సలహాదారు

సూర్య- బిక్కనూర్



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చెప్పారు. ఆదివారం మండలంలోని బాగి ర్తిపల్లెలో వన మహో త్సవంలో భాగంగా స్థానిక ముత్యాలమ్మ ఆలయం వద్ద మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, డి ఎఫ్ ఓ రామకృష్ణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు గంగయ్యగారి నర్సింలు, మాజీ సొసైటీ చైర్మన్ సంతోష్ కుమార్ గుప్తా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్, పార్టీ సీనియర్ నాయకులు తిరుమల్ స్వామి, గుడిసె రాములు, అటవీ శాఖ సిబ్బంది గ్రామస్తులు ఉన్నారు

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడి ఆర్థిక సాయం


సూర్య- బిక్కనూర్



బిక్కనూర్ మండలం లోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన మొండోల్ల శోభన్ అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకొని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుపారి భీమ్ రెడ్డి ఆదివారం మృతుని కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల నగదును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధర్మయ్య, మాజీ సర్పంచ్ కోక స్వామి, యూత్ నాయకుడు కాశిగళ్ళ రాజు తదితరులు ఉన్నారు.

## ముత్యాలమ్మ ఉత్సవాలలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు

సూర్య- బిక్కనూర్



మండలంలోని బాగిర్తి పల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన ముత్యాలమ్మ ఆలయ ఉత్సవాలలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేశానని,ఆలయంలో విగ్రహాన్ని తన సొంత నిధులతో తయారు చేయించినట్లు చెప్పారు. ఆలయ అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఉపసర్పంచ్ గంగయ్యగారి నర్సింలు, మాజీ సింగిల్ విండో సొసైటీ చైర్మన్ పల్లెర్ల సంతోష్ కుమార్ గుప్తా, ఆలయ కమిటీ సభ్యులు స్వామి, రాజం, అశోక్, మధు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు

## రామేశ్వర్ పల్లెలో బీసీ రిజర్వేషన్ల పట్ల సంబరాలు



సూర్య- బిక్కనూర్

తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలుపరిచే దిశగా క్యాబినె ట్ లో నిర్ణయించిందని, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గ్రామంలోని స్థానిక ఇందిరా గాంధీ విగ్రహం వద్ద గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ నాయకులు, మహిళలతో కలిసి ఘనంగా సంబరాలు నిర్వహించి, బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యక్షులు వినోద్ గౌడ్,విడిసి అధ్యక్షులు మద్ది సూర్యకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఏలేటి రమేష్ రెడ్డి,ఒల్లెపు శశి కుమార్, చేపూరి రమేష్, ఏ.ఎం.సి. డైరెక్టర్ నాగర్తి రమేష్ రెడ్డి, రెడ్డి సంఘ అధ్యక్షులు మద్ది కృష్ణారెడ్డి,ఎస్సీ సెల్ జిల్లా సెక్రెటరీ చేపూరి రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బత్తిని రాజేందర్, బీసీ నాయకులు ధర్మస్వామి, గంగాధర్,హరికృష్ణ, ఆనంద్, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 14,15 తేదీల్లో డీఈఈసెట్ కౌన్సలింగ్.

సూర్య - మోపాల్

డీఈఈ సెట్-2025లో అర్హత సాధించి గతంలో ధ్రువపత్రాల పరిశీలనకు హాజరు కాని అభ్యర్థులకు ఈ నెల 14,15తేదీల్లో మూడో విడత కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ డైట్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే పరిశీలన పూర్తయి సీటు పొందని, ఏ కళాశాలలో చేరని వారు 16న డీఈ ఎల్ఈడీ, డీపీఎస్ఈ ప్రవేశాలకు వెబ్ ఐచికాలు ఇవ్వచ్చు అన్నారు. రిజర్వేషన్, మెరిట్, ప్రకారం ఈ నెల 19న సీట్ల కేటాయింపు ఉంటుందని చెప్పారు. 19,20,తేదీల్లో ఆన్ లైన్లో సీట్లు అలాట్ మెంట్ చేస్తారన్నారు. అనంతరం సంబంధిత కళాశాలలో 23 తేది లోగా నిజధ్రువపత్రాలు సమర్పించి ప్రవేశాల్ని పొందాలన్నారు. పూర్తి వివరాలకు భాను ప్రసాద్ ను 63039 63931 ఫోన్ నంబర్లో సంప్రదించాలన్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల కళాశాలను పరిశీలించిన ఎమ్మెల్యే మదన్మోహన్

**సూర్యఎల్లారెడ్డి**


ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న విద్యార్థినిలతో మాట్లాడారు పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయినిలతో ప్రత్యక్షంగా సమావేశమై వసతి గృహ, భోజన సదుపాయాలు, పాఠశాల వాతావరణం తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.ఎమ్మెల్యే మదన్మోహన్ మాట్లాడుతూ,విద్యార్థుల ఆరోగ్య భద్రత, ఆహార





నాణ్యత విషయంలో ఎలాంటి లోపాలు సహించబడవు. పిల్లల భవిష్యత్తు మన బాధ్యత. ప్రభుత్వ నిధులతో నడుస్తున్న ఈ పాఠశాలల్లో విద్యార్థినిలకు అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలి," అని స్పష్టం చేశారు. విద్యార్థినుల కోసం అందించబడుతున్న భోజనం స్వయంగా తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి విద్య, వసతి, పారిశుద్ధ్య సమస్యలపై చర్చించారు

ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యం , పద్మ శ్రీకాంత్,మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి, మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కురుమ సాయిబాబా, పాఠకుల వినోద్ గౌడ్ సొసైటీ వైస్ చైర్మన్ మత్త మాల ప్రశాంత్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు, విద్యాసాగర్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతన ఎస్సైని సన్మానించిన టిడిపి నాయకులు

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన దీపక్ కుమార్ ను టిడిపి మండల అధ్యక్షుడు ఎర్ర బొగుడ భీమ్రావ్ ఆధ్వర్యంలో టిడిపి ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిశీలకులు దేమే కమ్మరి రాజు,తెలుగుదేశం పార్టీ నాయకులు శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు భీమ్రావ్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తు ప్రజలందరికి సమన్యాయం చేయాలని ఎస్సైని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు విశ్వేశ్వర శర్మ,రాంపల్లి తాండ నాన్య నాయక్,సురాయిపల్లి బండ్ల సాయిలు, ఐలాపూర్,కమ్మరి కృష్ణ,జగ్గయ్య నాయక్,బోనాల్ తాండ పాల్గొన్నారు.

## సాలూర గ్రామంలో ఘనంగా బోనాల పండుగ

**సూర్య బోధన్ రూరల్**



నిజామాబాద్ జిల్లా సాలూర మండల కేంద్రంలో ఆదివా రం ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలు బాగుండాలని గ్రామస్తులందరూ ఆరోగ్యంగా ఉండాలని గ్రామ దేవతలు పోచమ్మ, మహా లక్ష్మి దేవి లకు ప్రతి ఇంటి నుండి మహిళలు బోనాలు తీసి డప్పు వాయి ద్యాలతో పోతురాజుల విన్యాసాలు, నృత్యాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మ వార్లకు నైవేద్యం బోనాలు సమర్పించారు. ప్రతి ఏటా బోనాల పండుగను గ్రామస్తులు నిర్వహిస్తారు.

## వన మహోత్సవం లో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు షబ్బీ ర్ అలీ




**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొనీ చెట్లు నాటిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి నియోజకవర్గం బిక్నూర్ మండలం భగీరథ పల్లి గ్రామం లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని షబ్బీర్ అలీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చదనంతో ముస్తాబుచేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమం ప్రారంభమైంది. ప్రకృతి పరిరక్షణకు పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ సారి మరింత విస్తృతంగా మొక్కలు నాటి పర్యా వరణ సమతుల్యత సాధించాలనే సంకల్పంతో ముందడుగు వేసింది. అన్నారు.

### పాడి రైతుల అభివృద్ధికి కృషి చేస్తా

## పాల కేంద్రాన్ని పునర్ ప్రారంభిస్తా

**- ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి నియోజకవర్గం దోమ కొండ మండల కేంద్రంలో విజయ పాల కేంద్రాన్ని పునర్ ప్రారంభించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయ డైరీ చైర్మన్ తో మాట్లాడి దొమకొండ మండలానికి 11(VLCC) గ్రామీణ పాల సమీకరణ కేంద్రాలను మంజూరు చేయించినారు. విజయ పాల కేంద్రాల ద్వారా రైతులకు ఎంతో లాభదాయకం రైతుల నుండి నేరుగా గ్రామాల్లోని పాలు సేకరించడం ద్వారా రైతులకు సంపాదన చేకూర్చుకోవచ్చు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల మేలుకొరే ప్రభుత్వం అని తెలిపారు.

## బాన్సువాడ రూరల్ సీఐగా తిరుపతయ్య

**సూర్య- బాన్సువాడరూరల్**



సిఐగా తిరుపతయ్య ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. కామారెడ్డి జిల్లా స్పెషల్ బ్రాంచ్ లో విధులు నిర్వహిస్తున్న తిరుపతయ్య బాన్సువాడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేసిన సిఐ రాజేష్ హైదరాబాద్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతి భద్రలపరిరక్షణలకు ప్రాధాన్యత ఇస్తానన్నారు. జూదం మట్కాలపై ఉక్కు పాదం మోపుతామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు సమాచారం వస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచి దాడులు నిర్వహిస్తామన్నారు. ప్రజలు సహకరించినప్పుడే, పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉంటుందని తెలిపారు

## సీఎం,పీసీసీ,సీతక్క,వినయ్ రెడ్డీ చిత్రపటాలకు క్షీరాభిషేకం


**సూర్య మాక్లూర్**



మాక్లూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి,టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క, ఆర్మూర్ నియోజకవర్గ ఇంఛార్జి వినయ్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు.కాంగ్రెస్ నాయకులతో నిర్వహించిన మండల అధ్యక్షుడు రవి ప్రకాష్ మాట్లాడుతూ...రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గంగాధర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు,విండో ఛైర్మెన్ అశోక్,మాజీ చైర్మన్ దయాకర్ రావు,విండో వైస్ చైర్మన్ శేఖర్,మాజీ సర్పంచ్ రాజేందర్,కాంగ్రెస్ నాయకులు ఆరిఫ్,జాఫర్,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## పోటీ ఎక్కడైనా పతకం పక్కా..!

**సూర్య పిట్ల**




కోల్కతాలో ఈనెల 10 నుంచి 12 వరకు జరిగిన ఇండియన్ ఓపెన్ ఇంటర్నేషనల్ చెస్ బాక్సింగ్ ఛాంపియన్షిప్, ఆసియన్ చెస్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో పిట్లంకు చెందిన తక్కడ్పల్లి ప్రతిభ 6 బంగారు పతకాలు సాధించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అలాగే సెర్బియాలోని ప్రపంచచెస్ బాక్సింగ్ ఛాంపియన్షిప్కు ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రతిభ అనేక పతకాలను సొంతం చేసుకుంది.

## కంబాపూర్ మైసమ్మ పండుగ

**సూర్య పిట్లం**



పిట్లం మండలం కంబాపూర్లో ఆదివారం మైసమ్మ పండుగను నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నైవేద్యాలు సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.

## జూదం ఆడుతున్న నలుగురిపై కేసు నమోదు చేసిన పోలీసులు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని రుద్రారం గ్రామంలో ఆదివారం సాయంత్రం జూదమాడుతున్నట్టు సమాచారం మేరకు, ఎస్సై బొజ్జమహేష్ పోలీసు సిబ్బందితో వెళ్లి రుద్రారం గ్రామ శివారులో అక్రమంగా జూదం ఆడుతున్న నలుగురు వ్యక్తులను పట్టుకున్నారు. వారి వద్ద నుండి పేక ముక్కలు, నాలుగు మొబైల్ ఫోన్లు రూ.4,500 నగదు స్వాధీనం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ముత్యాలమ్మ ఉత్సవాలలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని బాగిర్తి పల్లి గ్రామంలో ఆదివారం నిర్వహిం చిన ముత్యాలమ్మ ఆలయ ఉత్సవాలలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేశానని,ఆలయంలో విగ్రహాన్ని తన సొంత నిధులతో తయారు చేయించినట్లు చెప్పారు. ఆలయ అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఉపసర్పంచ్ గంగయ్యగారి నర్సింలు, మాజీ సింగిల్ విండో సొసైటీ చైర్మన్ పల్లెర్ల సంతోష్ కుమార్ గుప్తా, ఆలయ కమిటీ సభ్యులు స్వామి, రాజం, అశోక్, మధు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు

## రామేశ్వర్ పల్లెలో బీసీ రిజర్వేషన్ల పట్ల సంబరాలు

**సూర్య- బిక్కనూర్**

తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలుపరిచే దిశగా క్యాబినెట్ లో నిర్ణయించిందని, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గ్రామంలోని స్థానిక ఇందిరా గాంధీ విగ్రహం వద్ద గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ నాయకులు, మహిళలతో కలిసి ఘనంగా సంబరాలు నిర్వహించి, బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు.